ప్రకాశం జిల్లా తేది:24.04.2023

స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించి భాదితులకు న్యాయం చేయాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు

ప్రకాశం జిల్లా పోలీస్ స్పందన కార్యక్రమంకు 74 పిర్యాదులు

ప్రజల సమస్యలను పరిష్కారించుటకు ఈ రోజు పోలీసు 'స్పందన' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ గారు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా పరిష్కారించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ రోజు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

తన ఫోన్ కు పర్సనల్ లోన్ ఇస్తామని ఒక మెసేజ్ రాగా తన అవసరాల నిమిత్తం వారిని ఫోన్ ద్వారా సంప్రదించగా పి.అశోక్ కుమార్ అనే వ్యక్తి మాట్లాడి ఇండియా బుల్స్ అనే సంస్థ ద్వారా లోన్ ఇప్పిస్తున్నామని, కానీ లోన్ కోసం ఆటో డెబిట్ చేయాలని పేటీఎం ద్వారా మొదట రూ. 6990 రూపాయలు చెల్లించాక, ఇంకా ఇన్సూరెన్స్ ఇతర చార్జీల నిమిత్తం విడతల వారీగా మొత్తం రూ. 98,095 చెల్లించినా ఎలాంటి లోన్ ఇవ్వకుండా మరికొంత డబ్బులు ఇవ్వాలని మెసేజ్ ద్వారా మరియు ఫోన్ ద్వారా తనను బెదిరిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చీమకుర్తి కి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు.

తనకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తిరుపతి జిల్లాకు చెందిన ఎం.ప్రదీప్ అనే వ్యక్తి తన వద్ద నుండి రూ.43,700 డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు కొనకనమిట్ల మండలంకు చెందిన సిహెచ్. కిరణ్ అనే వ్యక్తి ఫిర్యాదు.

ఈ స్పందన కార్యక్రమంలో డిటీసీ డిఎస్పీ రామకృష్ణ, దిశ డిఎస్పీ ఎ. పల్లపు రాజు, DSB DSP బి.మరియాదాసు, ICCR సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


SP
CAMP OFFICE


POLICE
SP


POLICE
SP